


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
మంగళవారం 15 జులై 2025 - పేజీలు 8

# పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచండి




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** మార్క్ ఫెడ్ ద్వారా చేపట్టిన పొగాకు కొనుగోళ్ల వేగాన్ని మరింత పెంచే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. సోమవారం గుంటూరు రూరల్ ప్రాంతంలోని ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పొగాకు సాగుచేసే ప్రాంతాలైన ప్రకాశం, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్ లు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పర్చూరు ఎమ్మెల్యే ఎలూరి సాంబశివరావు, వ్యవసాయ, మార్క్ ఫెడ్ ఉన్నతాధికారులతో పొగాకు కోనుగోళ్లపై మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ రాష్ట్రంలో 2024-25 సంవత్సరంలో నల్లబర్లీ పొగాకు 80 మిలియన్ కిలోల ఉత్పత్తి జరిగిందన్నారు. 22 పొగాకు కంపెనీలు 36.00 మిలియన్ కిలోల పంటను కొనుగోలు చేసాయని అన్నారు. ఈ నెల 21 నుండి సన్న, చిన్నరైతులను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు యాప్ లో నమోదు కాబడని పొగాకు రైతులందరికి లబ్ధి చేకూరేలా మార్క్ ఫెడ్ అధికారులు, సిబ్బంది కొనుగోళ్ల ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు. ప్రతి రైతు దగ్గర కేజీ పొగాకు కూడా మిగలడానికి వీళ్లేదని, జూలై నెలలో కనిష్టంగా 1 కేజీ నుంచి గరిష్ఠంగా 20 క్వింటాల పొగాకు వరకు ఉన్న రైతుల వద్ద అర్జెంట్ గా పొగాకును కొనుగోళు చేయాలని అధికారులను సూచించారు. చిన్న రైతులకు తోడ్పాటును ఇవ్వటంతో పాటు పెద్ద రైతుల వద్ద కూడా త్వరిగతగిన పొగాకు కొనుగోళ్లు

మిగతా 3లో

- కొనుగోలు కేంద్రాలను పెంచాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం
- పెద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు
- పొగాకు గోడౌన్స్ ను పెంచండి...
- అవసరమైతే ప్రైవేట్ గోడౌన్స్ అద్దెకు తీసుకోండి
- రైతులకు నష్టం వాటిల్లకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్న ఆదేశం

## పండగ వాతావరణంలో చీఫ్ విప్ జీవీ జన్మదిన వేడుకలు



**వినుకొండ మేజర్ న్యూస్:** ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పుట్టినరోజు వేడుకలు పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు .తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు. నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా సంబరాలు చేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయనను కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులు, అర్చకులు జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులకు ఆశీర్వాదాలు అందించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తీసుకొచ్చిన కేకులను కట్ చేశారు. ముందుగా పట్టణం లోని పాత శివాలయంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు దంపతులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదాశీర్వచనాలు

మిగతా 3లో

## రూ.60.17 లక్షల విలువచేసే మిర్చి విత్తనాల అమ్మకాలు నిలిపివేత

### విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్, వ్యవసాయ శాఖ తనిఖీ



**గుంటూరు, మేజర్ న్యూస్** గుంటూరులో వ్యవసాయ శాఖ డైరెక్టరు ఆదేశాల మేరకు, వ్యవసాయ శాఖ, విజిలెన్స్, ఎన్ఫోర్సుమెంట్ శాఖ సంయుక్తంగా విత్తనాలు, ఎరువులు పురుగు మందుల షాపుల్లో సోమ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తయారీదారులు, టోకు వర్తకులు, రిటైల్ డీలర్ల దుకాణాలలో రెండు టీములుగా ఏర్పడి ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మూడు విత్తన షాపుల్లోరూ. 60.17 లక్షల విలువైన మిరప, సోయాబిన్స్ విత్తనాలను సరైన రికార్డులు చూపించని కారణముగా అమ్మకాలను నిలిపివేశారు.. అలాగే 4 ఎరువుల దుకాణాలలో రూ.1.66 లక్షల విలువైన 5.35 టన్నుల ఎరువులను, 3 పురుగు మందుల దుకాణాలలో

మిగతా 3లో



## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జెసి

**గుంటూరు, మేజర్ న్యూస్** ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందించిన ఫిర్యాదులను నిర్దేశిత గడువు లోగా సత్వరమే పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి , ఎం.గంగ రాజు, డిఆర్ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 302 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త

మిగతా 3లో

## సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే డా. చదలవాడ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం ఇస్సాపాలెం గ్రామం నందు మండల నాయుకుల ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమనికి నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా. చదల వాడ అరవింద బాబు పాల్గొన్నారు గ్రామ నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించారు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమలను వివరించారు ఈ కార్యక్రమం టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## మిట్టమీదపల్లిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

- సుపరిపాలన దిశగా తొలి అడుగు
- ఇంటింటికీ కూటమి ప్రభుత్వ సంకల్పం



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి తెలుగు దేశం' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న నేపథ్యంలో, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, మిట్టమీదపల్లి గ్రామంలో ఈ కార్యక్రమం ఆదివారం విజయవంతంగా నిర్వహించబడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వత ఏడాది కాలంలో తీసుకొచ్చిన మార్పులు, ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధికి తీసుకున్న చర్యలపై స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి వివరణ ఇచ్చారు. భవిష్యత్‌లో చేపట్ట బోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు స్పష్టత ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, కూటమి నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులలో కూటమి ప్రభుత్వ పాలన పై నమ్మకం పెరిగినట్లుగా స్పష్టమైంది. కూటమి నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవడం ద్వారా పాలనకు ప్రజల మద్దతును బలపర్చే దిశగా కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యకు మంచి స్పందన లభిస్తోంది.

## యాజ్ ఏ సైంటిస్ట్ ప్రోగ్రాంకు శ్రీనివాస్ రెడ్డి ఎంపిక



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి కె. హెమంత్ సాయి రెడ్డి జాతీయ స్థాయిలో జరిగే "వన్ డే యాజ్ ఎ సైంటిస్ట్ ప్రొగ్రామ్" కు ఎంపికైనట్లు హెచ్.ఎం ఎ.శ్రీనివాస రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ లో నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థి కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఈ ఎంపిక జరిగిందన్నారు . జిగ్యాసా ప్రోగ్రాంలో భాగం గా దేశంలో కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) 37 అంతర్జాతీయ స్థాయి ప్రసిద్ధి చెందిన పరిశోధన సంస్థల్లోని ఒక సంస్థలో ఈ విద్యార్థి వన్ డే సైంటిస్ట్ గా గడపనున్నాడు. శాస్త్ర వేత్తలతో కలిసి పనిచేయడం,వారికి సహాయకులుగా ఉండడం, వారితో ముఖాముఖీ మాట్లాడడం, ప్రయోగాలు, ప్రయోగశాల పర్యటన, జీవ శాస్త్రం, భౌతిక,రసాయన శాస్త్రం,జీవకణ పరిశోధన వంటి అంశాలపై ప్రయోగ అనుభవం పొందడమే కాకుండా ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తలతో మమేకం అయ్యే అవకాశం ఉంటుంది. ఇది భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా మారాలనే ప్రేరణనిచ్చే అవకాశం అవుతుందన్నారు. ఈ ప్రోగ్రాం కి ఎంపికైన హేమంత్ సాయి కుమార్ రెడ్డి హైదరాబాదులో (సీఎస్ఐఆర్) పరిశోధనా సంస్థలో ఈ నెల 21 న "వన్ డే యాజ్ ఎ సైంటిస్ట్" గా పాల్గొంటారని తెలిపారు. పల్నాడు జిల్లా నుంచి పోగ్రామ్ కి ఎంపికైన హేమంత్ సాయి కుమార్ రెడ్డిని పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ,ఉప విద్యాశాఖ అధికారి ఏసుబాబు, జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా జియాలజిస్ట్ డాక్టర్ ఎస్.కె సాయి బాబు, ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు,పీసి వైస్ చైర్ పర్సన్ బి. చంద్ర కుమారి,గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు అభినందించారు.

## వ్యవసాయ డ్రోన్‌లను అందించిన ఎమ్మెల్యే డా. చదలవాడ







**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం రొంపిచర్ల గ్రామం నందు ప్రసన్నాంజనేయ గ్రూప్ సభ్యులకు అగ్రి కిసాన్ డ్రోన్ స్ప్రెయర్ లను నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు అందించారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆహార మిషన్ ద్వారా కంది మినుముల విత్తనాల మినీ కిట్లను అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. చదల వాడ అరవింద బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు పెద్ద పీట వేస్తుందని ఈ డ్రోన్ ద్వారా తక్కువ సమయంలో కేవలం ఎకరాకు ఆరు నుండి పది నిమిషాలలో పురుగుల మందును పిచికారీ చేయొచ్చని తద్వారా పురుగు మరియు తెగుళ్ల నివారణ సమర్థవంతంగా చేయవచ్చునని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు 80 శాతం సబ్సిడీతో డ్రోన్లను అందించటం అభినందనియమని ప్రతి రైతు వీటి వినియోగన్ని పెంచుకొని ఆధునిక వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు డ్రోన్‌ల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు వ్యవసాయ అధికారులు రైతులు టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తల మహిళలు పాల్గొన్నారు.

## బీసీ భవన్‌కు కేటాయించిన స్థలాన్ని బీసీలకే ఉంచాలి

- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణం జిల్లా కేంద్రమైన తర్వాత బీసీ భవన్ ఏర్పాటు చేయాలని అన్ని బిసి సామాజిక వర్గాల వారు వచ్చి కోరడం జరిగిందనీ వారి అభ్యర్థన మేరకు 2022లో కలెక్టర్ ని స్థలం కొరకు అభ్యర్థించగా అప్పటి కలెక్టర్ సూచనల మేరకు ఎమ్మార్వో 15 సెంట్ల స్థలం కేటాయించడం జరిగిందనీ అప్పుడు నిధులు సమకూర్చుకునే ప్రయత్నంలో ఉండగా ఎన్నికలు రావడంతో నిధులు కేటాయించలేని పరిస్థితిలో పెల్లికి నిర్మాణం పూర్తి చేయలేకపోవడం జరిగిందని,ఇప్పుడు బీసీభవన్ కు కేటాయించిన 15 సెంట్ల స్థలంలో ఐదు సెంట్ల స్థలాన్ని అంగన్వాడీ కేంద్ర బిల్డింగ్ నిర్మాణానికి కేటాయించడం జరిగింది గతంలో బీసీ భవన్ కొరకు కేటాయించిన స్థలం ఏదైతే ఉందో అది బీసీ లకే ఉంచాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సబితమ్మ కూడా ప్రతి జిల్లాకు బీసీ భవన్ ఏర్పాటు చేయాలని వేదిక మీద నుంచి చెప్పడం జరిగిందని ఈ 15 సెట్ల స్థలాన్ని బీసీ భవన్ కేటాయించాలని అంగన్వాడీ బిల్డింగ్ కు మరియు తూనికలు కొలతలు శాఖ కు కేటాయించిన స్థలంలో తగ్గించి కొంత స్థలం అంగన్వాడీ బిల్డింగ్ కేటాయించాలని బీసీ భవన్ స్థలాన్ని అంతే ఉంచాలని డిమాండ్ చేస్తున్నాం ఈ విషయంపై కలెక్టర్ ని సంప్రదించగా కలెక్టర్ కూడా దానికి సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు . ఈ రాష్ట్రంలో బీసీలు 50% నుంచి 60% వరకు ఉన్నారు వారు ఏదైనా సమావేశం పెట్టుకోవాలంటే ఇతర కార్యక్రమాలైనా చేసుకోవాలంటే జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో బీసీ భవన్ ఉండటం చాలా మంచిది జిల్లా కేంద్రమైన తర్వాత అనేక ప్రాంతాల నుంచి బీసీలు ఇక్కడికి వస్తుంటారు వారికి ఎంతో అవసరంగా ఉంటుంది ఈ బీసీ భవన్ కు నిధులను అప్పట్లో ప్రస్తుత ఎంపీని కూడా నిధులను అడగటం జరిగిందని అయితే ఎన్నికలు రావడం వల్ల నిధులు కేటాయించలేకపోవడం వల్ల నిర్మాణం ప్రారంభించలేకపోయామని రానున్న రోజుల్లో ఆ స్థలంలో బిసి భవన్ బిల్లింగ్ కట్టుకునే కార్యక్రమం చేస్తామనీ ఇక్కడ ఎమ్మెల్యే కూడా బీసీ వర్గానికి చెందినవారనీ దయచేసి సీల కొరకే ఉంచాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ని మరియు శాసనసభ్యులు అరవింద్ బాబు ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ కరీముల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్ విభాగం కార్యదర్శి మరియు బీసీ సామాజిక నేత తెలుగు మద్దిలేటి స్వామి మాస్టర్ పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు బీసీ సంఘం నేత అచ్చి శివకోటి మరియు పలువురు బీసీ సామాజిక వర్గాల నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పి



జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు





**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 75 ఫిర్యాదులు అందాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామానికి చెందిన వీరవల్లి హనిమిరెడ్డి అదే గ్రామానికి చెందిన పెద్ద వీరారెడ్డి భార్య అయిన నాగేంద్రం అను ఆమెకు 1,20,000/- రూపాయలు అప్పుగా ఇచ్చినట్లు, కానీ అసలు మరియు వడ్డీ చెల్లించకుండా భార్యాభర్తలు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వారు ఫిర్యాదితో మీకు దిక్కున చోట చెప్పుకో అని బెదిరించి భయభ్రాంతులకు గురిచేస్తున్నందుకుగాను వృద్ధాప్య వయసులో ఉన్న ఫిర్యాది తనకు తగిన న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది గురజాలకు చెందిన నట్టువ సంధ్యారాణి కు 8 సంవత్సరాల క్రితం వివాహం అయినట్లు, ప్రస్తుతం గురజాల నందు ఏఎన్ఎం గా పనిచేస్తున్నట్లు, ఫిర్యాదికి వివాహం అయినప్పటి నుండి పిల్లలు కలుగనందుకు గాను భర్త అయిన దాసరి వెంకట జనార్ధన్ రావు మరియు అత్తమామలు అనేక సార్లు శారీరకంగా మానసికంగా వేధించినట్లు, ఇదే విషయమై ఏచూరి శ్రీనివాసరావు, మందపాటి రమేష్ రెడ్డి పిడుగురాళ్ల పట్టడానికి చెందినటువంటి కొత్త శివన్నారాయణకు సత్తెనపల్లి పట్టణమునకు చెందిన జోగిపర్తి రవికుమార్, జోగిపర్తి వెంకటేష్, జోగిపర్తి అనిల్ అను ముగ్గురు ఆ పోంబస్ స్కీం నందు లోన్ ఇప్పిస్తామని దఫాల వారీగా 1,65,000/- రూపాయల నగదు గూగుల్ పే ట్రాన్సాక్షన్ నందు తీసుకొని లోన్ ఇప్పించకుండా మోసం చేసినట్లు డబ్బులు అడిగితే బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తూ దౌర్జన్యానికి దిగి దాడి చేసినట్లు మరియు మీకు దిక్కున చోట చెప్పుకో అని అసభ్యకరంగా తిట్టినందుకుగాను ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు అదే విధంగా దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారుల కొరకు భోజన ఏర్పాట్లు చేశారు.

# పండగ వాతావరణంలో చీఫ్ విప్ జీవీ జన్మదిన వేడుకలు









**మొదటిపేజి తరువాయి**

పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. పోలీస్ అధికారులు సహా వివిధ శాఖల అధికారులు జీవీ ఆంజనేయులును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజాసేవ చేయడానికి తనకు అవకాశమిచ్చిన దేవుడు, ప్రజల పట్ల ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటానన్నారు. ప్రజల ఆశీస్సులు, ఆదరణే తన బలమని అన్నారు. శక్తి, అవకాశాల మేరకు చేస్తున్న సేవాకార్యక్రమాలకు ప్రతి ఒక్కరి ఆశీర్వాదాలతో జీవితం మరింత సార్థకంగా మారుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సామాన్య రైతు కుటుంబం నుంచి ఈ స్థాయికి ఎదిగి, అటు వ్యాపారం విజయాలతో పాటు... ఇలా ప్రజా సేవలో పాలుపంచుకునే అవకాశం తనకు లభించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా అన్నారు.

## శానిటేషన్ పై రాజీ లేదు

- **అందరూ కలిసి పని చేయండి**
- **ఎక్కడా చెత్త కనిపించకూడదు**
- **శానిటేషన్ సిబ్బందితో సమీక్షలో ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** నగరంలో శానిటేషన్ అత్యంత ప్రాధాన్యమని, ఈ విషయంలో ఎలాంటి రాజీలేదని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సోమవారం స్థానిక శాసనసభ్యుల వారి కార్యాలయంలో శానిటేషన్ అధికారులతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో శానిటేషన్ విధులకు ఆటంకం కల్పస్తోన్న అంశాలపై ఆరా తీశారు. అదే సమయంలో సిబ్బందికి ఫీల్డులో ఎదురవుతున్న ఇబ్బందులు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ వారు కొమ్మలు నరికివేసిన వాటిని శుభ్రం చేయడంలో కొంత అసౌకర్యం కలుగుతుందని శానిటేషన్ సిబ్బంది ఎమ్మెల్యే నసీర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మైక్రో ప్యాకెట్స్ నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని సూచించారు. గ్రాస్ కటింగ్ కు అవసరమైన ఆయిల్ నిర్వహణపై సమగ్ర వివరాలని ఇవ్వాలని చెప్పారు. ప్రతి వార్డులోనూ శానిటేషన్ నిర్వహణకు ఒక ప్రత్యేక టీం ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. శానిటేషన్ నిర్వహణలో ఎలాంటి అశ్రద్ధ ఉండకూడదని స్పష్టం చేశారు.

## అంబటి గారడీని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు :ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరులో ఎస్పీ కార్యాలయం ఎదుట ఈ రోజు అంబటి రాంబాబు చేసిన గారడిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఎద్దేవా చేశారు. సోమవారం 18వ డివిజన్ మొహిద్దీన్ పాలెం, అడపా బజార్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్రలు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించి, వారి నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు. తొలుత మొహిద్దిన్ పాలెం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, టీడీపీ సీనియర్ నాయకులు దివంగత మల్లె విజయ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి హామీని నెరవేర్చి ప్రజల్లోకి వెళ్ళటం చాలా ఆనందంగా ఉంది. 18వ డివిజన్ లో ఎన్నికలు ముందు అనేక సమస్యలు చూడటం జరిగినది. రోడ్లు, డ్రైనేజి , మంచి నీటికి ఇబ్బందిగా ఉండేది. వాటన్నిటిని నేడు అధిగమించి నేడు ప్రగతి వైపు పయనించేలా చేశాము. ఇది మంచి ప్రభుత్వం అనేలా పని చేస్తున్నాము. అంబటి రాంబాబు ఈ రోజు ఎస్పీ కార్యాలయం ఎదుట హడావుడి చేయటం చూస్తుంటే, వారు తమ మనుగడ కోసం వెంపర్లాడుతూ, ఏదో ఒక కారణంతో మీడియాలో కనపడలేనే తపన తప్ప, అతను చేసే ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదు. ఎందుకంటె గత 5 ఏళ్ళ నుండి క్రితం నుండి శాంతి భద్రతలు అదుపుతప్పి, హత్యలు, అత్యాచారాలు, గనుల దోపిడీకి పాల్పడ్డారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత శాంతి భద్రతల పరి రక్షణకు పెద్ద పీఠ వేసింది. వైసీపీ పెంచిపోషించిన గంజాయి పై ఉక్కుపాదం మోపటానికి ఈగల్ టీమ్ ను ఏర్పాటు చేయటం కానీ, శివారుప్రాంతాల్లో కూడా ప్రజలకు రక్షణ కల్పించటానికి డ్రోన్లు, బీటీ కానిస్టేబులు ఏర్పాటు చేసాము.

**మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ....** ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అనేక డివిజన్ లలో చాలా ఉత్సాహంగా జరుగుతుంది. ఎన్డీయే పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతుంది. ఎన్డీయే కూటమి పాలనలో మహిళలకు వైసిపీ రక్షణ లేదని విమర్శించటం సిగ్గు చేటు అని మేయర్ కోవెలమూడి రవీంద్ర విమర్శించారు. పరిశీలకులు సింహాద్రి కనకాచారి, ఉల్లి గోపాల కృష్ణ, మల్లె ఈశ్వర్, ఉప్పతల సాంబ, మువ్వా వేణు బాబు, కసుకుర్తి హనుమంతురావు, అడపా బాబు, బాషా,నీలం ప్రసాద్, బుజ్జి మేస్త్రి,పెన్నటి మల్లీశ్వరి,పూసల శ్రీను, మల్లె నరసింహ రావు,ఖాజా,రియాజ్, ఇంతియాజ్, శంకర్ రావు, అడపా హేమంత్, బాలకృష్ణ, మల్లె గోపి, మల్లె దుర్గా ప్రసాద్, నాగేంద్ర, తిరుమల శెట్టి సాయి నరసింహ, ములక సత్య వాణి,శివ లీల, జీవని, గుర్రం ప్రసాద్, కొల్లి అనిల్, సంజీవ్ పాల్గొన్నారు.

## పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచండి

**మొదటిపేజి తరువాయి**

పూర్తిచేయాలని ఆదేశించారు. అవసరమైన మేర కొనుగోళ్ల కేంద్రాలను పెంచాలని, గోడౌన్స్ సరిపోకపోతే ప్రైవేట్ గోడౌన్స్ ను అద్దెకు తీసుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాల వద్ద నుండి గోడౌన్స్ కు పొగాకును తరలించేందుకు రవాణా ఖర్చుల వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని కలెక్టర్లు మంత్రి దృష్టికి తీసుకురాగ వెంటనే మంత్రి స్పందిస్తూ కేంద్రాల నుండి గోడౌన్స్ వరకు అయ్యే రవాణా ఖర్చు వలన రైతులు ఇబ్బందులకు గురి అవ్వకూడదని, ఆ ఖర్చును కూడా మార్క్ ఫెడ్ భరిస్తుందని కలెక్టర్లకు హామీ ఇచ్చారు. కొనుగోలు యాప్ లో నమోదైన రైతుల వద్దనే కాకుండా నమోదు కానీ రైతుల వద్ద కూడా పొగాకును కొనాలని అధికారులకు తెలిపారు. రేపటి నుండి రైతులకు సమాచారం చేరవేసే పనిలో అధికారులు ఉండాలని, ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు జరగాలని, వచ్చే సోమవారం నుండి నూతన ప్రణాళిక ప్రకారం కొనుగోళ్లు యధావిధిగా జరగాలని మంత్రి అచ్చెన్న తెలిపారు. రానున్న సీజన్ లో రైతులు పొగాకుకు ప్రత్యామ్నాయంగా వేరే పంటలను వేయాలని అందుకు వ్యవసాయ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రైతులకు అందుబాటులోకి ఎరువులు**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 1276 ఆర్ ఎస్ కే , (రైతు సేవా కేంద్రం) పీఏసీఎస్ లలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంటాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఎరువులు వాడకం ఎక్కువ ఉన్న ప్రాంతాలను గుర్తించి మరిన్ని ఆర్ ఎస్ కే ల ద్వారా ఎరువులను రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ బీ. రాజశేఖర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ డీల్లీరావు, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, మార్కెటింగ్ డైరెక్టర్ సునీత, వ్యవసాయ, మార్క్ ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.

## రూ.60.17 లక్షల విలువచేసే మిర్చి విత్తనాల అమ్మకాలు నిలిపివేత

**మొదటిపేజి తరువాయి**

14.13 లక్షల విలువైన 3460 లీటర్ల పురుగు మందుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ తనిఖీలలో ఈ పి.మురళికృష్ణ, ఎడిఎ, వ్యవసాయాధికారి కార్యాలయము, పశ్చిమ గోదావరి జిల్లా ఎమ్.సునీల్, ఎడిఎ, గన్నవరం, క్రిష్ణా జిల్లా, కె.వెంకటేశ్వర్లు సి.హెచ్. రవిబాబు ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజిలెన్స్ ఎన్ఫోర్సుమెంట్ శాఖ , సునీల్ కుమార్, వ్యవసాయ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి , బి.కిషోర్ కుమార్, వ్యవసాయ అధికారి, గుంటూరు రూరల్ మండలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జెసి

**మొదటిపేజి తరువాయి**

కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సమన్వ పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడానికి ముందు పెండింగ్ లో ఉన్న ఫిర్యాదుల పరిష్కారంపై శాఖల వారిగా అధికారులతో సమీక్షించారు. పెండింగ్ లో వున్న పిటీషన్లను వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే తిరిగి రీ ఓపెన్ అయిన పిటీషన్లు కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ జ్యోతిబసు , జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి చైతన్య , ఏ.డి ల్యాండ్ అండ్ సర్వే పవన్ కుమార్ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రావణ్ బాబు , డీడీ గ్రౌండ్ వాటర్ వందనం, డిపిఓ నాగ సాయి కుమార్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఏ.నాగేశ్వర రావు, డి ఎఫ్ ఓ హిమ శైలజ , జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ , జిల్లా ఉపాధి కల్పన అధికారి దుర్గాబాయి , ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గింజుపల్లి పుట్టినరోజు వేడుకలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరం ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామాంజనేయులు సమక్షంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు, కార్పొరేటర్ స్మిత పద్మజా, గోరంట్ల మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి వేణు గోపాల్, జనసేన పార్టీ గుంటూరు మండల అధ్యక్షులు గంధం సురేష్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారానికి సిద్ధంగా ఉన్నాం : ఎస్పీ





**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** గ్రీవెన్స్‌లో వచ్చిన ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి పోలీస్ అధికారులు సిద్ధంగా ఉన్నారని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారి సతీష్ కుమార్ స్వయంగా పాలొని, ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను చట్ట పరమైన పరిమితుల్లోనే శీఘ్రంగా పరిష్కరించేందుకు పోలీసులు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సమస్యలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై ఎస్పీ సమీక్ష నిర్వహించి, వాటిని చట్టపరంగా పరిష్కరించేలా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఫిర్యాదు దారుల నుంచి వచ్చిన అర్జీలను సక్రమంగా నమోదు చేసి, వారికి సహాయంగా ఉన్న కార్యాలయ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జి.వి. రమణమూర్తి, కె. సుప్రజ, ఏ. హనుమంతు, శ్రీనివాస రెడ్డి డీఎస్పీ, మహిళా పోలీస్ స్టేషన్, సీఐ బిలాలుద్దీన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ ఇంటి వద్ద గుమ్మడి కాయలతో దిష్టి తీసిన మహిళా నేతలు

- జగన్ ఎక్కడ పర్యటనకు వెళ్ళినా కూటమి దుష్ట శక్తులు
- వెంటాడుతున్నాయని గుమ్మడికాయలతో దిష్టి తీశారు






**తాడేపల్లి మేజర్ న్యూస్ :** మాజీ సీఎం జగన్ మోహన రెడ్డి నివాసం వద్ద బరిగలా కోటేష్ లీగల్ సెల్ నాయకులు ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తలు మహిళా నేతలతో గుమ్మడి కాయలు కొట్టారు. కూటమి పాలనలో ఎన్నో అరాచకాలు జరుగుతున్న పట్టించుకోవడంలేదని కూటమి పాలన రౌడీల పాలనలా మారిందని జగన్ పర్యటనలో జన ప్రభంజనం చూసి కూటమి నాయకులు తట్టుకోలేక ,దుష్ట పన్నాగాలు పన్నుతున్నారని జగన్‌ను భూస్థాపితం చేద్దామని చెప్పి, జనం దాటికి కూటమి భూస్థాపితం అవుతుందని ఆలోచనలో పడ్డారని అందుకే వైసిపి నాయకులు కార్యకర్తలు పై అనేక కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. నరదిష్టి, కూటమి పాలకుల దిష్టి పోవాలని జగన్ కు ఎప్పుడూ మేము అండగా ఉంటామని మహిళా నేతలు అన్నారు .

## పేర్నినాని రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** వైసీపీ అవినీతి, దురాగతాలు రోజుకొకటి బయపడుతున్న వేళ డైవర్షన్ పాలిటిక్స్‌కి వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పేర్ని నాని తెరలేపారని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. సోమవారం సాయంత్రం తాడేపల్లి టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరరావు యాదవ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మంత్రి కొల్లు రవీంద్రాను విమర్శించే స్థాయి పేర్ని నానికి లేదని అన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. బీసీ మహిళను అడ్డం పెట్టుకుని కుట్రలు కుతంత్రాలతో అరాచకం సృష్టించాలని వైసీపీ నాయకులు ప్రయత్నించటం వారి నీచ రాజకీయానికి పరాకాష్ట అని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు వికాసం కలిగించటమే లక్ష్యంగా వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని అన్నారు. మాజీ కౌన్సిలర్ కేళి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేర్ని నాని మాట్లాడే భాష అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ కి తెరలేపారని అన్నారు. తక్షణమే పేర్ని నానిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మా అధినాయకులను ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్ , తాడిపోయిన గోపి, షేక్ నాగూర్ వలి, తాడి బోయిన శివ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



**గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు :**
అశోక్ గణపతి రాజు ని గోవా గవర్నర్ గా నియమితులవ్వడం పట్ల దానబోయిన సుందరరావు యాదవ్,కేళి వెంకటేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు. అశోక్ గజపతి రాజు చాలా క్రమశిక్షణ కల వ్యక్తి రాజనీతిజ్ఞుడని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మైనర్ బాలికను వేధించిన ముద్దాయిని వెంటనే అరెస్ట్ చేయాలి

- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** గొరిజవోలు గ్రామంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన కొండబోయిన శ్రీనివాసరావు గారి 15 సంవత్సరాల మైనర్ కూతుర్ని అదే గ్రామానికి చెందిన ఒక కుర్రవాడు వేధింపులకు గురి చేస్తున్నాడని, ఆ అమ్మాయిని తీసుకొచ్చి ఆ అమ్మాయి అమ్మమ్మ ఊరైన దొండపాడు గ్రామంలో ఉంచడం జరిగింది అయితే ఆ కుర్రవాడు అక్కడి నుంచి ఈ గ్రామానికి వచ్చి ఇక్కడ కూడా వేధింపులు మొదలు పెట్టాడు ఆ అమ్మాయి అన్న మరియు గ్రామస్తులు ఆ కుర్రవాన్ని మందలించి పంపించగా, ఈలోపు ఈ అమ్మాయి బాధతో విషం తాగడం జరిగిందని ఈ అమ్మాయి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చడం జరిగింది. మూడు రోజుల పాటు ఉషమంగా ఉందని ఆ తర్వాత 11 రోజులకు కోలుకోవడం జరిగిందని అమ్మాయి కోలుకున్న తర్వాత ఆ కుర్రవాడిపై ఫోక్సో చట్టం కింద కేసు పెట్టడం జరిగిందనీ,ఈ కేసులో ఏ విధంగా అయినా రాజీ చేయాలనే ఉద్దేశంతో ఆ కుర్రవాడి కుటుంబము వారు మా అబ్బాయి కనపడుటలేదని మిస్సింగ్ కేసు పెట్టడం జరిగింది ఈ ఈ కేసును ఆసరాగా తీసుకొని పోలీసులు ప్రతిరోజు ఈ అమ్మాయి కుటుంబాన్ని పోలీస్ స్టేషన్కు పిలిచి విచారించడం జరుగుతుంది . ఈ విషయంపై నేను కొద్ది రోజుల క్రితం డిఎస్పీ కి చెప్పడం జరిగింది. కొంతకాలం ఈ అమ్మాయి కుటుంబాన్ని పోలీస్ స్టేషన్ కు పిలవలేదు. తిరిగి పది రోజుల నుంచి ప్రతిరోజు పోలీస్ స్టేషన్కుపిలిపించి విచారణ పేరుతో వేధిస్తున్నారని ఆ అమ్మాయి నాన్నను శనివారం నాడు పోలీస్ స్టేషన్ పిలిపించి పోలీసులు ఆ కుర్రవాడు ఎక్కడున్నాడు చెప్పమని తీవ్రంగా కొట్టారని పోక్సో కేసులో ముద్దాయి అయిన కుర్రవాడు మిస్ అయితే ఆ కుర్రవాడు ఎక్కడున్నాడు అతని ఆచూకీ కనిపెట్టకుండా,ఆ కుర్రవాడు ఎక్కడ ఉన్నాడో తెలుసా అని చెప్పి బాధిత కుటుంబీకుల్ని ఇబ్బంది పెట్టె కార్యక్రమం చేస్తున్నారు ఇది సరైనది కాదన ఇది ఎక్కడి న్యాయం అని ప్రశ్నించారు ప్రతిరోజు ఇంట్లో ఉంటూ గ్రామం వదిలిపెట్టి వెళ్లకుండా ఉన్నటువంటి బాధితుల్ని ప్రతిరోజు ఇబ్బందులకు చేయడం ఆ అబ్బాయి ఎక్కడున్నాడో చెప్పమని వీరిని వేధించటం మంచి పద్ధతి కాదు పోక్సో కేసులో ఉన్న ముద్దాయి ఎక్కడికి వెళ్ళాడు అనేది కనిపెట్టి అతనిని అరెస్ట్ చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని అసలు ముద్దాయిని వదిలేసి బాధిత కుటుంబాన్ని ఇబ్బంది పెట్టటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు అంతేకాకుండా బాధితుల ఇంటికి పోయి మీ ఇంటిని కూలగొడతామని ముద్దాయి కి చెందిన కుటుంబం వారు వేదింపులకు గురి చేస్తున్నారని అటువంటి వారికి పోలీసులు మద్దతు ఇవ్వడం మంచి పద్ధతి కాదని మీరు ప్రజల పక్షాన నిలబడండి అని పోలీసులకు హితవు చెప్పారు ఈ విషయంపై మేము ఈరోజు ఎస్పీ ని కలిసి వినతి పత్రం ఇవ్వడానికి వచ్చామనీ అయితే ఎస్పీ లేకపోవడం వలన అడిషనల్ ఎస్పీ ని కలిసి ఈ కేసు పై వివరాలు అందించడం జరిగిందని అడిషనల్ ఎస్పీ స్పందించి వెంటనే విచారించి చర్యలు చేపడతామని చెప్పారని తెలియచేశారు తక్షణమే ముద్దాయి ని అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## వెనిగండ్లలో దళిత కుటుంబంపై కుల వివక్షా



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలో దళిత కుటుంబంపై కుల వివక్షతో దాడి జరుగుతుందని, గ్రామానికి చెందిన ఆదెమ్మ వెంకటేశ్వర్లు (55) అనే వ్యక్తి కుటుంబసభ్యులపై, అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు దాడికి పాల్పడినట్టు ఆరోపణలుతో సోమవారం ఎస్పీకి ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటేశ్వర్లుకు ఐదుగురు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. గత నాలుగున్నర దశాబ్దాలుగా వీరి కుటుంబం వెనిగండ్ల గ్రామంలో నివాసముంటోంది. స్థానికంగా సామాజికంగా ఆధిపత్యం చెలాయిస్తున్న రామకృష్ణ, రాంబాబు, సింహాచలం, వెంకయ్య, చింటూ అనే వ్యక్తులు గతంలో కూడా తమ కులం నుండి వెలివేస్తూ, తిరిగి చేరుకునేందుకు రూ. 3 లక్షలు వసూలు చేసినట్టు వెంకటేశ్వర్లు తెలిపారు. తాజాగా, జూలై 13 రాత్రి 9:30 గంటల సమయంలో వీరు వారి ఇంటిపై దాడికి పాల్పడ్డారు. దాడిలో వెంకటేశ్వర్ల చిన్న కుమారుడు రమేష్, మరో కుమారుడు నాగరాజు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అంతేగాక గర్భవతిగా ఉన్న కోడలిని కూడా అసభ్యంగా తాకేందుకు ప్రయత్నించినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. మహిళలపై అసభ్యంగా ప్రవర్తించడం, ప్రాణభయంగా బెదిరించడం కలచివేసే ఘటనగా గ్రామంలో చర్చకు తెరలేపింది. ఈ దాడిలో పాల్గొన్న వ్యక్తులు మీరు మళ్లీ వెలివేయబడ్డారనీ,లేకపోతే మరో లక్ష రూపాయలు చెల్లించాలి అని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు వెంకటేశ్వర్లు గుంటూరు జిల్లా ఎస్పీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## పల్నాటి సాంస్కృతిక వారసత్వాన్ని జాతీయ స్థాయిలో చాటి చెప్పిన కర్నాటి మురళి

- ఘనంగా సత్కరించిన జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు

**నరసరావు పేట,, మేజర్ న్యూస్ :**
జాతీయ స్థాయిలో పల్నాడు జిల్లా సాంస్కృతిక వారసత్వ విలువను ఇనుమడింపజేస్తూ 'జాతీయ ఉత్తమ నేత వృత్తిదారు' అవార్డు పొందిన సత్తెనపల్లి వాసి కర్నాటి మురళిని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ఘనంగా సత్కరించారు.
సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో పీజీఆర్ఎస్ లో పాల్గొన్న అధికారులు, అర్జీదారుల సమక్షంలో కర్నాటి మురళికి శాలువా కప్పి అభినందించారు.
కర్నాటికి దక్కిన అవార్డు పల్నాడు జిల్లా సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అన్నారు. జిల్లాలోని కళాకారులు మరిన్ని అవార్డులు, విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మురళి, జిల్లా చేనేత , జౌళి పరిశ్రమల అధికారి ఉదయ కుమార్, ఆర్డీవో మురళి తదితరులు పాల్గొన్నారు.



# జీవీ పుట్టినరోజు సందర్భంగా వినుకొండలో ఉచిత కంటి వైద్య శిబిరం

▸ శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ - శంకర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు











**వినుకొండ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జన్మదినాన్ని పురస్కరించుకుని వినుకొండలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెదకాకానికి చెందిన ప్రసిద్ధ శంకర్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గంగినేని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి, ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ లీలావతి, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీధర్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ఇలాంటి ఒక మంచి సేవా కార్యక్రమం నిర్వహిం చడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. పదిమంది సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరెక్కడా రాదని ఈ ఉచితకంటి వైద్య శిబిరం మరోసారి గుర్తు చేసిందన్నారు. దేవుడు, ప్రజలు ఇచ్చిన అవకాశంలో మూడవ సారి ఎమ్మెల్యేగా గెలవడం ఒకటైతే, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో చీఫ్‌విప్‌గా కీలక బాధ్యతలు అందుకోవడం అన్నీ అదృష్టంగా భావిస్తు న్నా అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గంజాయి, గుట్కా లాంటి మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు తీసుకుంటూ, గూండాయిజం, రౌడీయిజానికి చెక్ పెట్టిందన్నారు. కానీ వైసీపీ పాలనలో యువత ఉద్యోగావ కాశాల కోసం ఎదురుచూస్తూ తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యారని.. విద్యార్థులకు అమ్మఒడి సహాయం ఒక్కరికే పరిమితం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రతి విద్యార్థికి రూ. 13 వేలు అందిస్తున్నామని.. రెండు నెలల్లో కొత్త టీచర్లను నియమించనున్నట్టు తెలిపారు. ఇలా గత ప్రభుత్వం చేయలేని ఎన్నోమంచి పనులను ప్రభుత్వం చేస్తోందన్న జీవీ ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించనున్నామని తెలిపారు. పెంచిన పింఛన్లతో పాటు రాష్ట్రంలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయని, దాంతో 8. 5 లక్షల ఉద్యోగాలు సృష్టించనున్నట్టు చెప్పారు. కొమ్మలపాటి శ్రీధర్ మాట్లాడుతూ%ౌ%జీవీ ఆంజనేయులు కష్టాలు ఎదురీది ఎదిగిన నాయకుడని కితాబిచ్చారు. మూడోసారి ఎమ్మెల్యేగా, ప్రభుత్వ చీఫ్ విప్‌గా సేవలు అందిస్తున్న ఆయను ఈ జన్మదిన వేడుకల నుంచి అంతా మంచే జరగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తా అన్నారు. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ నడిపిస్తున్న సేవా కార్యక్రమాలు గుంటూరు జిల్లాలో మంచి మార్పుకు నాంది పలుకుతున్నాయని తెలిపారు. వేలాదిమందికి కంటిచూపు ఇవ్వడం ఎంత గొప్పపని అని కొనియాడారు. ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ లీలావతి మాట్లాడు తూ జీవీ ప్రతి పుట్టినరోజును వినుకొండ ప్రజల మధ్యలో జరుపుకోవడం ఆనందంగా ఉంటుందన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా జీవీ ఎప్పుడూ ప్రజలకోసమే పరితపిస్తుంటారని తెలిపారు. చదువుకోలేని విద్యార్థులకు సహాయం, పేదలకు వైద్యం, ప్రకృతి పరిరక్షణ కోసం మొక్కల పంపిణీ వంటి ఎన్నో సేవా కార్యక్రమాల్లో ముందుండడం మా బాధ్యతగా భావిస్తున్నాం," అని అన్నారు. కంటిచూపు బాగు చేయించడం ద్వారా ఎందరో జీవితాలు మారుతున్నాయని . అందుకే ఈ తరహా శిబిరాలను ప్రతి మండలంలో ప్రతి రెండు నెలలకోసారి నిర్వహిస్తామని.. సీఎం చంద్రబాబు పీ-4 లక్ష్యాన్ని శివశక్తి ఫౌండేషన్ ముందుండి ప్రజల్లోకి తీసుకెళ్తుందన్నారు. ఈ శిబిరానికి వందల మంది ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఆపరేషన్ లకు సూచనలు కూడా అందించారు.

# ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** అర్హత కలిగిన ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు టిడిపి జిల్లా కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని బలుసుపాడు, పెదకూరపాడు గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు పేరుతో టిడిపి నాయకులు ఇంటింటికి కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు అందుతున్నాయా, గ్యాస్ సబ్సిడీ వస్తుందా, పిల్లలకు తల్లికి వందనం అమౌంట్ వచ్చాయా తదితర అంశాలపై టిడిపి బృందం అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, బెల్లంకొండ రాంగోపాల్రావు, గల్లా బాబురావు, వడ్లమూడి అప్పారావు, షేక్ ముంతాజ్, అజ్మల్లా, గంగినేని లీలావతి, గంగినేని వెంకటేశ్వర్లు, కంచర్ల సుధాకర్, ఇంకా పలువురు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి : అనగాని సత్య ప్రసాద్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని మంచి కలపూడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో సోమవారం ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి . అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. మంత్రికి మహిళలు ,పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కోలాటాలు నడుమ మంత్రి మంచి కల పూడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ,సంక్షేమం పై గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, ఎంపీపీ.. షేక్. జబీన్ వైస్ ఎంపీపీ మరీదు. రామయ్య ,గూడూరు వెంకటరావు,, యార్లగడ్డ రమేష్ యేమినేని కోటేశ్వరరావు, పాటిబండ్ల కృష్ణప్రసాద్ ,అంచె మారుతి వరప్రసాద్, మండల పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,మహిళలు ,గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో 10 నిమిషాల్లో పని పూర్తయ్యే కొత్త ప్రాజెక్టు

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

ఏపీలో వినూత్న కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో 10 నిమిషాల్లో పని పూర్తయ్యే కొత్త ప్రాజెక్టును ప్రజల ముందుకు తీసుకొచ్చింది.

గతంలో మాదిరి గంటలు గంటలు కాకుండా వచ్చిన మనిషి హ్యాపీగా ఫీలయ్యేలా కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టు గా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఏపీలో స్థలాలు క్రయ, విక్రయాలు జోరందుకున్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది. 10 నిమిషాల్లోనే రిజస్ట్రేషన్ చేయడంతో పాటు కొనుగోలుదారుడికి పత్రాలు కూడా అందించేలా పైలట్ ప్రాజెక్టును లాంచ్ చేసింది.

విజయవాడ పడమట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ ప్రాజెక్టును అధికారులు ప్రారంభించారు. 10 నిమిషాల్లోనే మూడు డాక్యుమెంట్స్‌ను రిజిస్ట్రర్ చేసి మొదటి 60 నిమిషాల్లో ముగ్గురు వినియోగదారులకు అందజేశారు. అలాగే డాక్యుమెంట్స్ స్కాన్ కాపీని వాట్సాప్ ద్వారా పంపారు. 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి అవడంతో కస్టమర్స్ హర్షం వ్యక్తం చేశారు. ఇళ్లు, స్థలాలు క్రయ, విక్రయాల కోసం కాళ్లు అరిగేలా తిరాగాల్సిన పని లేదని అన్నారు. అయితే కస్టమర్స్ నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ అధారంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ఉప్పలపాడులో సుపరిపాలనలో తొలి అడుగు





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రాజుపాలెం మండలం ఉప్పలపాడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలని 80% శాతం పూర్తి చేశామని, గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందన్నారు. ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ అందిస్తామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతుందన్నారు. ఉప్పలపాడు గ్రామంలో 30 లక్షల రూపాయలతో నూతంగా నిర్మించినసీసీ రోడ్ మరియు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంను ప్రారంభించారు. గడప గడపకు వెళ్లి ప్రజలతో నేరుగా చర్చించి పథకాల గురించి తెలుసుకున్న రు. సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ప్రజలకు స్వయంగా వివరించరు . ప్రతి ఇంటిలో సమస్యలు తెలుసుకొని, వాటిని మై టిడిపి యాప్‌లో స్వయంగా నమోదు చేసిన , వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించి, రానున్న నాలుగు సంవత్సరాల్లో మరింత నిధులు తీసుకువచ్చి సత్తెనపల్లి అభివృద్ధి పథంలో నిలపడమే లక్ష్యంగా పని చేస్తామన్నరు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి అందరికీ ఇస్తామని చెప్పి మోసం చేసి ఒకరికే పరిమితం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం లో సూపర్ సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదాని కొనియాడారు. ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు మంగళగిరి నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అందజేసిన నిధులతో సోమవారం జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ నిధులతో రోడ్డులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. రేవేంద్రపాడు గ్రామంలో 16 లక్షల రూపాయల నిధులతో మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ నిధులతో రోడ్డును నిర్మించేందుకు భూమి పూజ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్, ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులురాలు. కే సనేని శ్రీ అనిత, కె జస్వంత్ ,ఎంపిటిసి మధు, గ్రామ మాజీ సర్పంచ్ వాసిరెడ్డి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## సత్తెనపల్లి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడిగా గొల్లపల్లి



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** నియోజవర్గ తెలుగు నాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ ( టి ఎన్ ఎస్ ఎఫ్) అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన గొల్లపల్లి వీరాంజనేయులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతలను పార్టీ శ్రేణుల సహకారంతో సమర్ధవంతంగా నిర్వహిస్తానని చెప్పారు. తెలుగు నాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. పలువురు పార్టీ నాయకులు వీరాంజనేయులను అభినందించారు.

## ప్రజా వేదికకు వీఆర్వోలు, విఎస్‌లు తప్పనిసరి : తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు

**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల వేదిక ప్రజా వేదిక కార్యక్రమానికి అన్ని గ్రామాల వీఆర్వోలు వివిస్ లు తప్పనిసరిగా హాజరుకావాలని మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు సూచించారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమానికి ఎటువంటి అర్జీలు రాలేదు అన్నారు. ప్రజా వేదికకు వచ్చే ప్రతి ఒక్క సమస్యను వెంటనే పరిష్కరిస్తున్నామని అలాగే మండలంలో ఉన్న ప్రజల రైతుల సమస్యలను ముందుగానే గుర్తించి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు ఆయా గ్రామాల వీఆర్వోలు విలేజ్ సర్వేర్లు గ్రామస్తులకు అందుబాటులో ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుధా ప్రవంతి ఆర్ ఐ కోటేశ్వరరావు విఆర్వోలు వి ఎస్ లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# పేదలకు అండగా ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్




**పెదకాకాని మేజర్ న్యూస్ :** పొన్నూరు నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి అండగా ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నిలబడుతున్నారు ఆపదలో ఉన్న వాళ్ళని ప్రభుత్వపరంగా ఆదుకునే విధంగా సాయశక్తుల కృషిచేసి వారికి ప్రభుత్వ సహాయాన్ని అందజేసి వారి మన్ననలు పొందుతున్నారు అందులో భాగంగా పెదకాకాని మండల పరిధిలోని పలు గ్రామాల్లో పలు ప్రమాదాల్లో మరణించిన వారికి పలు ప్రమాదాల్లో బాధితులుగా మిగిలిన వారికి ప్రభుత్వ సహాయాన్ని ఆయన చేతుల మీదుగా బాధితులకు అందజేశారు పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండలం నంబూరు గ్రామం అంబేద్కర్ నగర్ ఏరియాకు చెందిన దాసరి జాషువా (12) హోలీ పండుగ సందర్భంగా ఒంటికి అయిన రంగులను శుభ్రం చేసుకునేందుకు కల్వలోకి దిగగా ప్రమాదవశాత్తు కాలుజారి కాల్వలో పడి మరణించినారు. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు వారి పార్థవదేహంను సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని ఆనాడు హామీ ఇచ్చినారు. హామీలో భాగంగా దాసరి జాషువా తల్లి స్వాతి గార్కి, రెండు లక్ష రూపాయలు చొప్పున చెక్కును నరేంద్ర కుమార్ గారిలి చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు నరేంద్ర కు కృతజ్ఞతలు తెలియజేసినారు. పెదకాకాని గ్రామం లూథర్ గిరి ఏరియాలో సంవత్సరం క్రితం ఇంటి ప్రహరీ గోడ పక్కనే ఆడుకుంటున్న పిల్లలపై ప్రమాదవశాత్తు ప్రహరి గోడ కూలీ బంగారు సిద్దార్ధ (12), కోలాటపు సాత్విక్ (12) ఇద్దరు చిన్నారులు అక్కడక్కడే మరణించటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు వారి పార్థవదేహాలను సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని ఆనాడు హామీ ఇవ్వటం జరిగింది. హామీలో భాగంగా బంగారు సిద్దార్ధ గారి తల్లి జ్యోతి మరియు కోలాటపు సాత్విక్ తల్లి రత్నకుమారి కి ఒక్కొక్కరికి రెండు లక్ష రూపాయలు చొప్పున చెక్కులను ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు నరేంద్ర కు కృతజ్ఞతలు తెలియజేసినారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన నక్క వీరబాబు 55810/- రూపాయలు, తియ్యగూర శివమ్మ కి 25,166/-రూపాయలు, మేడిద రమ్య 18,163/-రూపాయలు, మహమ్మద్ నజియా బేగం 41024/-రూపాయలు, నడికోట శ్రీనివాసరావు 20,000/- రూపాయలు పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన నారి దూళ్ళ వెంకటేశ్వర్లు కి 81,000/- రూపాయలు మరియు కుర్ర పేరయ్య 1,50,000/- రూపాయలు పెదకాకాని మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన బండ్లమూడి కోటేశ్వరమ్మ కి 60,000/-రూపాయలు పెద్దిపాగ సాంబశివరావు 40,350/-రూపాయలు పెదకాకాని మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన కాకర్లమూడి చిన్నమ్మాయి 51,309/- రూపాయలు చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు.

# జీతాలు దూరమై బ్రతుకు భారమై మేం బ్రతికేది ఎట్టా

- రెండేళ్లుగా చెల్లించని జీతాలు
- జెడ్పీ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా








**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** రెండు సంవత్సరాలుగా తమకు రావలసిన జీతాలను వెంటనే విడుదల చేయాలని ఈ విషయంలో నిర్లక్ష్య వైఖరి వహిస్తున్న సీఈవో డిప్యూటీ సి ఈఓలపై చర్యలు తీసు కోవాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సోమవారం గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా బాధితుల్లో ఒకరైన పిడపర్తి కృష్ణవేణి మాట్లాడుతూ జీతాలు ఇవ్వకపోవడంతో తన భర్త పవన్ కుమార్ అనారోగ్యానికి గురై మందులు వాడుకోవటానికి డబ్బులు లేక ఆరోగ్యం క్షీణించి మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన జీతాలు చెల్లించాలని అనేక మార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవటం లేదని వాపోయారు. భర్త పోయిన దుఃఖంతోపాటు తన ఇద్దరు పిల్లలను పోషించుకోవడం కష్టంగా ఉందని, అయినప్పటికీ అప్పు లు చేసి కాలాన్ని వెళ్లదీస్తున్నానని తెలిపారు. ఉద్యోగ నిర్వహణ విషయంలో సక్రమంగా విధులు నిర్వహిస్తున్న తమకు జీతాలు ఇవ్వడం లేదన్నారు. వాసి మల్ల అరుణ, వరికుటి నందిని లు మాట్లాడుతూ ఎన్నో పర్యాయాలు అధికారులకు విన్నవించుకున్న తమ గోడు పట్టించుకో వడం లేదన్నారు. ఈ సందర్భంగా సీఈవో వీర్ల జ్యోతి బస్సు, డిప్యూటీ సీఈఓ సిహెచ్ కృష్ణలపై చర్యలు తీసుకోవా లని, తమకు వెంటనే రావాల్సిన జీతాలు విడుదల చేయాలని, అధికారుల నిరంకుశ వైఖరి నశించాలని నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. సాయంత్రం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్రకు వినతిపత్రాన్ని అంద జేశారు. గుంటూరు సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద ప్రేమ ఆనందం మాదిగ మాట్లాడుతూ బాధితులకు తాము అండగా ఉంటామని వారికి రావలసిన జీతాలు చెల్లించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తొలుత గుర్రం జాషువా విగ్రహం వద్ద నుండి ర్యాలీగా ధర్నా ప్రదేశానికి చేరుకున్నారు. ఎమ్మార్పీఎస్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ దళిత ప్రజా సంఘాలు బాధితులకు మద్దతు తెలిపాయి. కార్యక్రమంలో బాధితులు తేళ్ల హరీష్, రాహుల్, కె ఆనంద్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పథకం అమలుపైవిశేష స్పందన : యువ నాయకులు నిఖిల్



**మాచవరం , మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా తల్లికి వందనం పథకానికి విద్యార్థుల తల్లుల నుండి విశేష స్పందన వస్తుందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కుమారుడు యువ నాయకులు యర పతినేని నిఖిల్ అన్నారు. సోమవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా మాచవరం మండలం తురకపాలెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటి గురించి తెలియజేస్తున్నారు తురకపాలెం గ్రామస్తులు యరపతినేని నిఖిల్ కు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. సూపర్ సిక్స్ లో ఉన్న అన్ని రకాల పథకాలను త్వరలోనే పూర్తిస్థాయిలో అమలు చేస్తారన్నారు గురజాల నియోజకవర్గంలో అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నిఖిల్ అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, మండల టిడిపి క్లస్టర్ ఇన్చార్జిలు ఎడ్లపల్లి రామారావు, యామని రామారావు, తురకపాలెం మాజీ సర్పంచ్ షేక్ మాబు వలి, మండల తెలుగు యువత అధ్యక్షులు అస్సాన్వలి, ఎంపిటిసి షేక్ చిన్న సైదా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కాసిమాల సేవిరి బాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ అల్లావుద్దీన్,డాక్టర్ షేక్ అల్లావుద్దీన్, కొత్తపాలెం మాజీ సర్పంచ్ జమ్మి గుంపుల వెంకటేశ్వర్లు, పుసులూరి రామయ్య, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జిడిసిసి బ్రాంచ్ మేనేజర్ బదిలీ



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** స్థానిక జిడిసిసి బ్యాంకు బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేసిన జే.రవికుమార్ సాధారణ బదిలీల్లో భాగంగా వినుకొండ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. పెదకూరపాడు బ్రాంచ్లో ఒక సంవత్సరం 9 నెలలు పనిచేశారు. ఈ బ్రాంచ్ పరిధిలో ఫణిదం సొసైటీ, గుడిపూడి సొసైటీ,వరగాని సొసైటీ,తాళ్లూరు సొసైటీ ఉన్నాయి. ఈ సొసైటీలో ఉన్న ఖాతాదారులు,కార్యదర్శి, సిబ్బంది మన్ననలు అందుకున్నారు. సోమ వారం మేనేజర్ రవికుమార్ బదిలీ సందర్భంగా ప్రజా కవి, పెదకూరపాడు అభివృద్ధి వేదిక (పిడిఎఫ్) కన్వీనర్ దర్శి శేషారావు,పల్నాడు జిల్లా సొసైటీ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు ఆరాధ్యుల శ్రీనివాసరావు,వరగాని విశ్రాంత సెక్రటరీ రోశయ్య, తాళ్లూరు కార్యదర్శి కుమారి, బ్యాంకు సూపర్వైజర్ శ్రీనివాసరావు,అసిస్టెంట్ మేనేజర్ నాగేశ్వర రావు శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

# మల్లేశ్వరస్వామి దేవస్థానం

## తాత్కాలిక సేవలు రద్దు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకానిలో కొలువైన శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో తాత్కాలిక సేవలు రద్దు చేసినట్లు ఆలయ కమిషనర్ లీలా కుమార్ సోమవారం తెలిపారు. జులై 16 నుంచి 18 వరకు పవిత్రోత్సవాల సందర్భంగా ఆలయంలో రాహుకేతు పూజలు, ఆర్జిత సేవలు తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. జులై 19 నుంచి అన్ని సేవలు యథావిధిగా ప్రారంభమవుతాయన్నారు. వాహన పూజలు, అన్నప్రాసనలు కొనసాగుతాయని, భక్తులు సహకరించాలని కోరారు.

# ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మహిళలు పెదకూరపాడు తహసిల్దార్ ఎన్ ధనలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. గ్రీవెన్స్ సందర్భంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విడివిడిగా 20 మంది మహిళలు దరఖాస్తు చేశారు. తహసిల్దార్ మాట్లాడుతూ ఈ విషయం పైఅధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఇళ్ల స్థలాలు కావాలని దరఖాస్తులు ఇచ్చే వాళ్ళు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.

# షెడ్యూల్ కులాలకు అన్ని సంక్షేమ పథకాలు అందాలి

- **షెడ్యూల్ కులాల సంక్షేమ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ వెల్లడి**




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాజ్యాంగం షెడ్యూల్ కులాల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు, ఇతర కార్యక్రమాలు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ఖచ్చితంగా అమలు చేయాలని జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ తెలిపారు.

సోమవారం కలక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాస్ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ డైరక్టర్ డా. జి. సునీల్ కుమార్ బాబు తో కలసి జిల్లాలో షెడ్యూల్ కులాల అభ్యున్నతిపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు, షెడ్యూల్ కులాల అభ్యున్నతి కోసం, దేశ అభివృద్ధి కోసం గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ అహర్నిశలు శ్రమిస్తూ, రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించటానికి అనేక పథకాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. షెడ్యూల్ కులాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, పథకాల అమలు తీరును జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ పర్యవేక్షిస్తుందన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 338 ద్వారా జ్యూడిషియల్ అధికారాలతో జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. దీనికి జ్యూడిషియల్ అధికారాలు ఉంటాయని, నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పనిచేయని అధికారులు, ఉద్యోగులను సస్పెండ్ చేయటంతో పాటు అవసరమైతే జైలుకు సైతం పంపే అధికారం కమిషన్ కు ఉందన్నారు. జిల్లాలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపుదలపై విద్యాశాఖ అధికారులను అభినందించారు. ప్రధాన మంత్రి అవాస్ యోజనా పథకం ద్వారా వేగవంతంగా షెడ్యూల్ కులాల వారు ఇళ్ళు నిర్మించటానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేయాలని, దీనిపై గృహ నిర్మాణ శాఖ, బ్యాంకర్లు ప్రత్యేకంగా సమావేశమై తీసుకునే చర్యలపై కమిషన్ కు నివేదిక అందించాలన్నారు. షెడ్యూల్ కులాల విద్యాద్యార్థులకు ప్రవేటు విద్యా సంస్థల్లో ట్యూషన్ ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తున్నందున, ప్రవేటు విద్యాసంస్థల నిర్వహకులు ట్యూషన్ ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులు పెట్టకుండా సాంఘీక సంక్షేమ శాఖ అధికారులు, యూనివర్సిటీల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. హత్యలకు గురైన షెడ్యూల్ కులాల వ్యక్తుల కుటుంబానికి నిర్దేశించిన విధంగా ఎక్స్ గ్రేషియా, ఉద్యోగం, ఇతర పునరావాస కార్యక్రమాలు సత్వరమే అమలు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులలలో పోలీసు శాఖ సత్వరమే విచారణ పూర్తి చేసి చార్జీ షీటులు దాఖలు చేయాలని, దాడుల కేసులలో కౌంటర్ కేసులను నమోదు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. షెడ్యూల్ కులాలకు చెందిన ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు పీఎంజీఈపీ, స్టాండప్ ఇండియా పథకం ద్వారా బ్యాంకులు రుణాలు అందించాలని, గౌరవ ప్రధాన మంత్రి రూ. 5 కోట్లు వరకు పూచికత్తులేని రుణాలు బ్యాంకర్లు అందించేందుకు వీలుగా రూ. 1000 కోట్లతో సీజీటీఎంఎస్ ని ఏర్పాటు చేశారన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలలో ఖచ్చితంగా రోస్టర్ పాయింట్లు పాటిస్తూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీతో పాటు, పదోన్నతులు కల్పించాలన్నారు. ఆచార్య నాగర్జున యూనివర్సీటీ, ఆచార్య ఎన్ జీ రంగా యూనివర్సీటీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ పై కమిషన్ కు నివేదిక అందించాలన్నారు. భూమి లేని నిరుపేద షెడ్యూల్ కులాలకు ప్రభుత్వం ఇచ్చే భూములను ఇతరులు రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా రిజిస్ట్రేషన్ శాఖ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎస్సీలకు ప్రభుత్వ ఎసైన్ చేసిన భూమలను ఇతరులు అనుభవంలో ఉన్న, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి రిజిస్ట్రేషన్ ను రద్దు చేయటం తో పాటు , అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదుకు రెవెన్యూ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అవసరాలకు ఎసైనీ భూముల సేకరణ విషయంలోను బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలన్నారు. ఇండస్ట్రీయల్ పార్కులలోను షెడ్యూల్ కులాలకు నిర్దేశించిన కోటాను అమలు చేయాలన్నారు.

జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ మాట్లాడుతూ జిల్లా నైసర్గిక, ప్రాదేశిక, అక్షరాస్యత , విద్యాభివృద్ధికి అమలు చేస్తున్న కార్యక్రమాలు, షెడ్యూల్ కులాలకు సంబంధించి ఆరోగ్యం,పౌష్టికాహారం, భూముల పంపిణీ, ప్రధాన మంత్రి అవాస్ యోజనా ద్వారా ఇళ్ళ నిర్మాణాలు, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ శాఖలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్, రక్షణ చట్టాలు తదితర అంశాల అమలు తీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎస్సీలకు ఎసైన్ చేసిన భూములను ఇతరులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే వాటిని రద్దు చేయటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అవసరాలకు స్వాధీనం చేసుకున్న డీకేటీ పట్టా భూములకు సైతం రిజిస్టర్ భూములు ప్రకారమే పరిహారం అందించటం జరుగుతుందన్నారు. జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులు సమీక్షలు సూచించిన అంశాలపై జిల్లా అధికారులు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులలో సాధ్యమైనంత వరకు 60 రోజుల్లోను చార్జిషీటు దాఖల చేసేలా చర్యలు తీసుకుంటుంన్నామన్నారు. కేసుల విచారణ, ఇతర అంశాలపై కమిషన్ అందించిన సూచనలు అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు.

సమావేశం అనంతరం జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ విలేకరులతో మాట్లాడుతూ షెడ్యూల్ కులాల సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు అమలు తీరును, బ్యాక్ లాగ్ పోస్టు భర్తీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తదితర అంశాలపై జల్లా అధికారులతో సమీక్షించి సూచలను అందించటం జరిగిందన్నారు. గౌరవ ప్రధాన మంత్రి షెడ్యూల్ కులాల యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటానికి బ్యాంకుల ద్వారా రూ. 5 కోట్ల వరకు పూచికత్తులేని రుణాలు మంజూరుకు సీజీటీఎంఎస్ ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సబ్సీడీతో పాటు బ్యాంకులు రుణాలు అందించాలని ఆదేశించటం జరిగిందన్నారు. నిరు పేదలందరికీ కూడు, గుడ్డ, నీడ అందించాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పానికి అనుగుణంగా షెడ్యూల్ కులాలకు సంబంధించిన అన్ని పథకాలపై సమీక్ష నిర్వహించటం జరిగిందన్నారు. అన్ని శాఖల్లోను పథకాలన్ని అమలు జరుగుతున్నాయని, మరికొన్ని శాఖలు పథకాల అమలు చేయటానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. షెడ్యూల్ కులాలకు చెందిన వ్యక్తులపై జరిగిన దాడులకు సంబంధించిన అంశాల్లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని, కేసులు నమోదుతో పాటు, ఎక్స్ గ్రేషియా, ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తున్నరన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 338 ప్రకారం జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ ఏర్పాటు చేయటం జరిగిందని, రాజ్యాంగం షెడ్యూల్ కులాలకు కల్పించిన హక్కులను హరించితే చాలా సీరియస్ గా స్పందిస్తుందన్నారు. షెడ్యూల్ కులాల సంక్షేమం, అభివృద్ధి, రక్షణ కోసం అందించాల్సిన పథకాలను ఉద్యోగులు, అధికారులు సకాలంలో అందించాలనీ కోరుతున్నామన్నారు. విలేకరులు అడిగిన అంశాలపై జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ స్పందిస్తూ బ్యాంకులు వ్యాపారభివృద్ధికి అందించిన రుణాలను సద్వినియోగం చేసుకొని సకాలంలో చెల్లించటం ద్వారా మరింతగా అధిక మొత్తంలో రుణాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ సామర్థ్యాన్ని బట్టీ గ్రామీణ ప్రాంతానికి చెందిన నాకు జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులుగా నియమించారని, అదే విధంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న ద్రౌపతీ ముర్మును గౌరవ రాష్ట్రపతి గా అత్యున్నత పదవి ఇచ్చారని, డీల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్త కు అవకాశం కల్పించారన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు చైతన్య, జిల్లా అధికారులు , పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పేరూరుపాడులో ఘనంగా జీవి పుట్టినరోజు వేడుకలు

**బొల్లపల్లి మేజర్ న్యూస్:** పండగ వాతావరణం లో ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పుట్టిన రోజు వేడుకలు మండలంలోని పేరూరుపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఏర్పాటు చేసుకున్న భారీ కేకును కట్ చేసి మిఠాయిలు , అల్పాహారం పంచారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపటం తో పాటు, శివశక్తి ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలను పొందిన వ్యక్తిగా ఆయనను కొనియాడారు .కార్యక్రమంల గుర్రం నరసింహారావు, గంగినేని రమణయ్య, రాచపల్లి ఏడుకొండలు, అన్నపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కాట్లరామయ్య, కాట్ల గురు నాదం,ముత్తినేని శ్రీనివాసరావు ,ముత్తినేని అంజయ్య కాట్ల చిన్న కొండలు, పరిమిలక్ష్మి నర్సయ్య,తిరువీధి నారాయణ , జెడ్డా గోవిందరాజులు ,కాట్ల రవి , పాలడుగుచిరంజీవి, గరికపాటి నాగేశ్వరరావు , పోక సుబ్బారావు , పిట్టల. మహేష్, కొల్లి సుబ్బారావు బీసీ, ఎస్సీ నాయకులు మేకల ఎల్లమంద, శీలం అయితాన్న, పేరు సామల చిన్న లింగయ్య ,పోతురాజు ,నాగ శేషు , మరియుమాసారపు కొండలు ,ధూపాటి లక్ష్మయ్య, ధూపాటి ఎర్రకోటయ్య, ధూపాటినరసింహారావు ,నన్నెపోగు రాంబాబు, పిట్టల గోవిందు, తొర్లకొండ నాగేశ్వరరావు ,తొర్లకొండ శ్రీను , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







## అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి వికాసం

- గత ఐదేళ్లూ అధోగతి పాలన
- కేవలం ఏడాదిలోనే మార్పునకు నాంది
- ప్రగతి గడపలోనూ వసంతం
- జాబ్ మేళాతో నిరుద్యోగ యువతకు భవిత
- 13వ డివిజన్ లో సుపరిపాల తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గత ఐదేళ్ల కాలంలో విధ్వంసంగా మారిన రాష్ట్రం అభివృద్ధి వికాసం వైపు పయనిస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నగరంలోని 13వ డివిజన్ సంగడిగుంటలో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. తాము ఎన్నిక సమయంలో ఈ ప్రాంతంలో పర్యటించామని, అప్పుడు కనీసం రోడ్లు కూడా లేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇప్పుడు సంగడిగుండ ప్రాంతంలో ప్రతి రోడ్డునూ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. కేవలం రోడ్లు మాత్రమే కాదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ-4 వంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టామని వెల్లడించారు. దీని ద్వారా బంగారు కుటుంబాలను గుర్తించి వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచబోతున్నామని చెప్పారు. అనంతరం స్థానిక ప్రజలతో ఇంటింటికీ వెళ్లి మాట్లాడారు. ప్రతి ఇంట్లో ఏడాది కాలంలో ఎంత లబ్ధి చేకూరింది ? ఏమేమి పథకాలు అమలయ్యాయి ? పిల్లల చదువులు ఎలా ఉన్నాయి ? వైద్య పరంగా ఎలాంటి సదుపాయాలు అందుతున్నాయి ? రేషన్ కార్డులు ఉన్నాయా ? రేషన్ సరుకులు సక్రమంగా అందుతున్నాయా ? అని ప్రతి ఇంటికీ వెళ్లి ఆరా తీశారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం దాదాపుగా నెరవేర్చిందని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన పరిశ్రమలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషితో తిరిగి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని భరోసా కల్పించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించి యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత తమదేనని స్పష్టం చేశారు. గంజం రాఘవేంద్ర, దాసరి రాజా మాస్టర్, డిప్యూటీ మేయర్ సజీలా, చిన్న బుజ్జి, చల్లా ఆంజనేయ ప్రసాద్, గోల్డ్ రఫీ, మంత్రి నాగరాజు, సోఫియా, బాజీ, రత్న కిరణ్, కిషోర్, వాకా వీరారెడ్డి, మీరా, విజయ్, నారాయణ, హరికృష్ణ, మామిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజధానిలో రెచ్చిపోతోన్న మట్టి మాఫియా

- రాత్రి ,50కు పైగా టిప్పర్లతో మట్టి అక్రమ తవ్వకాలు,
- ఒక్కో టిప్పర్ మట్టి రూ. 5వేలకు విక్రయం
- ప్రతి రోజూ 750కు పైగా ట్రిప్పుల మట్టి రవాణా
- ఒకరోజు తరలి వెళ్లే మట్టి విలువ రూ.37.50 లక్షలు
- రూ.కోట్లు సొమ్ము చేసుకుంటున్న మట్టి మాఫియా.



**మంగళగిరి, మేజర్ న్యూస్** అమరావతి రాజధానిలో మట్టి అక్రమ దందా మూడు ప్రొక్లయినర్లు...ఆరు టిప్పర్లు చందంగా సాగుతోంది. గత వైకాపా ప్రభుత్వ హయాం నుంచి నేటి కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వరకూ సుమారు గత ఐదేళ్ల నుంచి రాజధాని ప్రాంతంలో మట్టి అక్రమ రవాణా యధేచ్చగా కొనసాగుతూనే ఉంది. రాజధాని ప్రాంతంలో రహదారుల నిర్మాణం తవ్వుతున్న మట్టితో పాటు పక్కనే ఉన్న ఖాళీ స్థలాల్లో సైతం ప్రొక్లెయిన్ల సహాయంతో అక్రమంగా తవ్వుకుని టిప్పర్ల సహాయంతో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో చేపడుతున్న రహదారుల నిర్మాణం కోసం తవ్వుతున్న మట్టిని ఈ ప్రాంతంలోనే వినియోగించాల్సి ఉంది. రాజధాని ప్రాంతంలోని నల్లమట్టి బాగా సారవంతమైంది కావడంతో వివిధ ప్రాంతాల్లోని రైతులు, గృహ యజమానులు దీన్ని కొనుగోలు చేసేందుకు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. దీంతో రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా పదుల సంఖ్యలో ప్రొక్లెయిన్లతో మట్టిని తవ్వి టిప్పర్లతో తరలిస్తున్నారు. ప్రొక్లెయిన్ యజమానుల మధ్య మనస్పర్థలు తలెత్తడంతో మట్టి కోసం దాడులు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయంటే మట్టి అక్రమ రవాణా ద్వారా వారికి ఏ స్థాయిలో ఆదాయం వస్తుందో అర్థం చేసుకోవచ్చు. రాజధాని గ్రామాలైన నవులూరు, యర్రబాలెం, కురగల్లు కృష్ణాయపాలెం, వెంకటపాలెం, మందడం, వెలగపూడి, లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలెం, రాయపూడి, తుళ్లూరు, బోరుపాలెం, అబ్బురాజు పాలెం, నెక్కల్లు, అనంతవరం గ్రామాల నుంచి మట్టి అక్రమ రవాణా ఐదేళ్లుగా జోరుగా సాగుతూనే ఉంది.

**మామూళ్లు మత్తులో అధికారులు.**

రాజధాని గ్రామాల్లో మట్టి మాఫియా గత ఐదేళ్లుగా ఇష్టానుసారంగా మట్టిని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నా సంబంధిత శాఖల అధికారులు చూసీచూడనట్లు గా వ్యవహరిస్తోన్నారు. ప్రధానంగా కొందరి పోలీస్ అధికారులకు,సిబ్బందితో పాటు జర్నలిస్టులకు సైతం నెల మామూళ్లు చెల్లిస్తూ మట్టి మాఫియా ప్రతి రోజూ లక్షలాది విలువైన మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**(రోజు 750 ట్రిప్పులకు పైగా రవాణా...**

కాగా రాజధాని ప్రాంతంలో మట్టి మాఫియా పదుల సంఖ్యలో ప్రొక్లెయిన్లను ఏర్పాటు చేసుకుని సుమారు 50కు పైగా టిప్పర్ లారీ లతో ప్రతి రోజూ సగటున ఒక్కో టిప్పర్ 15ట్రిప్పుల లెక్కన మొత్తం 750 ట్రిప్పుల మట్టిని తరలిస్తున్నారు. ఒక్కో టిప్పర్ లారీ మట్టికి రూ. 5వేలు చొప్పున 750 ట్రిప్పులకు రూ.37.50 లక్షల ఆదాయాన్ని పొందుతున్నారు. ఈ లెక్కన నెలకు రూ. 11.25 కోట్ల విలువైన మట్టిని సొమ్ము చేసుకుంటున్నారు. గత ఐదేళ్ల కాలంగా రూ. 690కోట్ల విలువైన మట్టిని దోచుకున్నారంటే మట్టి మాఫియా దందా ఎలా కొనసాగుతోందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు మట్టి మాఫియాపై ఉక్కుపాదం మోపే విధంగా రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ తగు ఆదేశాలు జారీ చేయాలని పలువురు రాజధాని గ్రామ రైతులు కోరుతున్నారు...

## పరామర్శల పేరుతో అరాచకాలు సృష్టిస్తున్న వైకాపా నేతలు

- వైసిపి పై ధ్వజమెత్తిన ధూళిపాళ్ల, శ్రవణ్ కుమార్
- జగన్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని డిమాండ్
- రఫ్ఫా రఫ్ఫా నరుకుతామని మాట్లాడటం క్షమించరాని నేరం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** వైసీపీ అధినేత జగన్ రెడ్డి ఆ పార్టీ నాయకులు రాష్ట్రంలో చనిపోయినవారిని పరామర్శల పేరుతో అరాచకాలు సృష్టిస్తున్నారని గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ విమర్శించారు. సోమవారం జిల్లా తెదేపా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు మాట్లాడారు ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ కొంతమందిని చంపుతూ... ఇదేమిటని ప్రశ్నిస్తే రప్పా రప్పా నరుకుతామంటూ మాట్లాడటం క్షమించరాని విషయం అన్నారు

పరామర్శల పేరుతో జగన్ రెడ్డి కొంతమంది అల్లరిమూకను పోగుచేసి పరామర్శల అర్థాన్నే మార్చేసి కేవలం తమ పార్టీ ఉనికిని కాపాడుకోవటానికి ప్రజల్లో భయాందోళ నలు కలిగిస్తున్నారనీ ధ్వజమెత్తారు.

జగన్ కి, వైసిపికి పెద్ద పాలేరునని చెప్పుకునే పేర్ని నాని చీకట్లో ఎందుకు, పట్టపగలే రప్పా రప్పా అనే కార్యక్రమం చేపడతామని ప్రజల్లో భయాందోళనలు కలిగేలాగా నిస్సిగ్గుగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ధూళిపాళ్ల అన్నారు

రాష్ట్ర రాజకీయాలను నేరమయం చేయాలనీ.. రాష్ట్రంలో రౌడీయిజం, అసాంఘిక కార్యకలాపాలకు తెరతీయడానికి చూస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని వారు హెచ్చరించారు..

రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకుంటుంటే.. వైసిపికి ఎం చేయాలో అర్థంకాక మామిడి పండ్లు రైతుల పరామర్శ యాత్ర పేరుతో రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు. లిక్కర్ స్కామ్ కేసు రోజుకొక విషయం బయటకు వస్తోందన్నారు. లిక్కర్ స్కాములో డబ్బులు అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ నేతలు ప్రజలకు పంచారని విషయం బయటకు రావడంతో ప్రజల దృష్టి మళ్లించేందుకు వైసీపీ నేతలు కొత్త కొత్త రాజకీయాలకు తెరలేపుతున్నారన్నారు. పేర్ని నాని తన గోడౌన్ లో బయటపడిన దారిమళ్లిన బియ్యం గురించి మాట్లాడకుండా.. కూటమి ప్రభుత్వం మమ్మల్ని ఏమి చేయలేదంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నాడు. ఇది ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. వైకాపా ఎంత రెచ్చగొట్టినా కూటమి ప్రభుత్వం సంయమనం పాటిస్తుంది.. చట్టప్రకారం నడుచుకుంటుంది. తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తి లేదన్నారు. పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూలి జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయిన దగ్గర నుండి పరామర్శల పేరుతో ప్రజలపై దండయాత్రలు చేస్తున్నారని విమర్శించారు రైతులను పరామర్శల పేరుతో అసాంఘిక కార్యకలాపాలు తమ రౌడీ మూకలతో అలజడులు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ 5 సం.ల పాలనలో అకాల వర్షాలు, వరదలు వస్తే రైతుల ముఖం చూడని జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోగానే రైతులపై కపట నాటక ప్రేమలు కురిపిస్తున్నాడు. గత ప్రభుత్వం హయాంలో సీఐడీ పోలీసులు సహకారంతో ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి తీవ్ర హింసలకు గురిచేసిన సంగతి ప్రజలు మరచిపోలేదన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు పోలీస్ కమిషనర్ దగ్గరకు వెళ్లి సోషల్ మీడియాలో వైసీపీ వారిపై కేసులు పెట్టాలని చెప్పడం చూస్తే సిగ్గుపడాల్సి వస్తుంది. వైసీపీ హయాంలో ఏ ఒక్కరిపైన అయిన మీ ప్రభుత్వం చర్యల తీసుకున్నారా అంటూ ప్రశ్నించారు. వైసీపీ పార్టీ క్యాంప్ క్లర్క్ సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన స్క్రిప్ట్ మాత్రమే రోజుకు ఒక్కొక్కడు మీడియాలో మాట్లాడటం పరిపాటిగా మారిపోయిందన్నారు. జగన్మోహన్ పర్యటనలో కారు కిందపడి సింగయ్య మరణిస్తే లాగి పడేసి చూడకుండానే కిరాతకంగా వెళ్లిపోయిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి కాదా అని ధూళిపాళ్ల ప్రశ్నించారు. దళిత వ్యక్తి జగన్మోహన్ రెడ్డి కారుకింద పడి చనిపోతే వైసీపీ దళిత సంఘాలు ఎక్కడికి పోయాయి అంటూ విరుచుకుపడ్డారు. అంబేద్కర్ రాజ్యాంగంతో నాకు పనిలేదని చెప్పిన ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి.. అన్నారు అలాంటి వ్యక్తి పర్యటనలకు వస్తే ప్రశ్నించలేని సంఘాలు ఎందుకు అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. సింగయ్య మృతి కేసులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేరు చార్జ్ షీట్లో నెంబర్ వన్ ముద్దాయిగా పెట్టాలని డిమాండ్ చేసారు వైసీపీ పార్టీ ప్రజలలో మనుగడకోసం మాత్రమే పోరాటాలు చేస్తున్నారు అని విమర్శలు గుప్పించారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777